ఆంధ్రప్రదేశ్ శాసనసభ

8వ సమావేశం

# "ఇళ్ల స్థలాల పంపిణీ – గృహాల నిర్మాణం" విషయంపై స్వల్పకాలిక చర్చకు సంబంధించిన వివరణ

"నవరత్నాలు – పేదలందరికీ ఇళ్లు" ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగంగా గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు ఇళ్లులేని పేదల కోసం గృహాల నిర్మాణానికి వీలు కల్పించడానికి కులం, జాతి లేదా మతంతో నిమిత్తం లేకుండా సంతృప్తతా విధానంలో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో నివసిస్తున్న అర్హులైన లబ్ధిదారులందరికీ 25 లక్షల ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేయడం కోసం కార్యక్రమాన్ని ప్రకటించారు.

గౌరవనీయులైన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగారు 25-12-2020 తేదీన ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీని ప్రారంభించి ఈ కార్యక్రమం క్రింద 28,15,105 ఇళ్ల స్థలాల పట్టాలను పంపిణీ చేశారు.

ఇళ్ల స్థలాల పట్టాల పంపిణీ అనేది ఒక నిరంతర కార్యక్రమం మరియు ఇళ్ల స్థలాల పట్టాల కోసం అభ్యర్ధన దాఖలైనపుడల్లా 90 రోజుల ఇళ్ల స్థలాల పట్టాల పథకం క్రింద పట్టాల పంపిణీకి చర్యను చేపట్టడమవుతున్నది. 90 రోజుల ఇళ్ల స్థలాల పట్టాల పథకం క్రింద 91,229 ఇళ్ల స్థల పట్టాలను పంపిణీ చేయడమయింది.

ధర్మాన కృష్ణదాస్
ఉప-ముఖ్యమంత్రి
రెవెన్యూ, రిజిస్ట్రేషన్ & స్టాంపుల శాఖ

# ఇళ్ళ స్థలాల పంపిణీ ఇళ్ళ నిర్మాణంపై గౌరవనీయులైన మంత్రిగారి వివరణ


**సిహెచ్ శ్రీరంగనాథ రాజు**

**గృహనిర్మాణ శాఖామాత్యులు**

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం**

గృహనిర్మాణశాఖ –ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అగ్ర ప్రాధాన్యతలలో ఒకటి. అవసరంలో ఉన్న కుటుంబాలకు ఇండ్ల స్థలాలను తగువిధంగా సమకూర్చుతూ సంతృప్త విధానంలో రాష్ట్రంలోని అర్హులైన కుటుంబాలన్నిటికీ శాశ్వత గృహాలను సమకూర్చడానికి ప్రభుత్వం కట్టుబడివుంది. "పేదలందరికీ ఇళ్ళు" అనే పేరుతో గృహనిర్మాణాన్ని "నవరత్నాలు" అనే ప్రభుత్వ ప్రాధాన్య కార్యక్రమాలలో చేర్చడమైనది. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ళు క్రింద 71,811.48 ఎకరాలలో, మహిళలే పట్టాదారులుగా అర్హులైన లబ్ధిదారులకు అందరికీ, 30.37 లక్షల ఇండ్ల స్థలాలను మొదటివిడతలో (28.15 లక్షలు మరియు 90 - రోజుల గృహ నిర్మాణం కొరకు ధరఖాస్తులు పంపిణీ చేయడమయింది. (ప్రభుత్వ భూమి : 28,554 ఎకరాలు ; సేకరించిన ప్రైవేటు భూమి : 25,374 ఎకరాలు : ల్యాండ్ పూలింగ్ : 4,457 ఎకరాలు, ఏఎంఆర్‌డిఏ – 1,074 ఎకరాలు, టిడ్-కో – 255 ఎకరాలు మరియు స్వాధీన ధృవ పత్రాలు / ఆక్రమణల క్రమబద్ధీకరణ : 9,800 ఎకరాలు). భూమికి ఇచ్చిన సుమారు ఖర్చు రూ.20,961 కోట్లు. (ప్రభుత్వ భూమి : రూ.6,058 కోట్లు, సేకరించిన భూమి : రూ.9,517 కోట్లు ; ల్యాండ్ పూలింగ్ : రూ.1,350 కోట్లు ; ఏఎంఆర్‌డిఏ భూములు : 325 కోట్లు, టిడ్‌కో కొరకు భూములు : 810 కోట్లు మరియు స్వాధీన ధృవపత్రాలు / ఆక్రమణల క్రమబద్ధీకరణ : రూ.2,900 కోట్లు).

30.37 లక్షల మంది లబ్ధిదారులకు గాను 6,04,686 (19.91 శాతం) మంది ఎస్‌సికి చెందిన వారు, 1,74,875 (5.76 శాతం) మంది ఎస్‌టికి చెందినవారు, 16,50,775 (54.35 శాతం) మంది బిసికి చెందినవారు, మరియు మిగిలిన 6,06,954 (19.98 శాతం) మంది ఓసికి చెందినవారు.

ప్రభుత్వం, రూ.55,080 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో 30.6 లక్షల ఇళ్ళ నిర్మాణాన్ని చేపడుతున్నది. రూ.28,084 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో 1వ దశ క్రింద పిఎంఏవై-వైఎస్ఆర్-పట్టణ-బిఎల్‌సి క్రింద ఇప్పటికే 15.6 లక్షల ఇళ్ళు మంజూరయ్యాయి. రూ.55,080 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో 30.60 లక్షల గృహాల నిర్మాణాన్ని ప్రభుత్వం చేపడుతున్నది. రూ.28,084 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో మొదటి దశలో పిఎంఏవై– వైఎస్ఆర్–పట్టణ–బి ఎల్ సి క్రింద ఇప్పటికే 15.60 లక్షల

గృహాలను మంజూరు చేయడమైనది. రూ.3,222 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో యుఎల్‌బి/యుడిఏ యేతర మండలాలలో రూ.1.80 లక్షల యూనిట్ల వ్యయంతో పిఎంఎవై-వైఎస్ఆర్ – గ్రామీణ కార్యక్రమం క్రింద 1.79 లక్షల గృహాలను కూడా ప్రభుత్వం చేపట్టింది. ఇంకనూ రూ.23,778 కోట్ల ప్రాజెక్టు వ్యయంతో రెండవ దశలో 13.21 లక్షల గృహాలను ప్రతిపాదించడమైనది. "ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ" అనే తన నోడల్ ఏజెన్సీ ద్వారా బలహీన వర్గాల కోసం గృహ నిర్మాణ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తున్నది. ఇంకా జి+3 మాదిరిగా పిఎంఏవై – పట్టణ – ఏహెచ్‌పి కార్యక్రమం క్రింద 163 ప్రాంతాలలో 88 యుఎల్‌బిలలో పట్టణ పేదలకు 2.62 లక్షల ఇళ్ళను ఏపిటిఐడిసిఓ, (ఆంధ్రప్రదేశ్ టౌన్‌షిప్ మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ) నిర్మిస్తున్నది. ఈ ఇళ్ళు 3 కేటగిరీలుగా ఉన్నాయి. అవి ; 300 చ.అ (1.43 లక్షల ఇళ్ళు), 365 చ.అ (44,304 ఇళ్ళు) మరియు 430 చ.అ (74.312 ఇళ్ళు). ప్రభుత్వం లబ్ధిదారులకు ఉచితంగా మొత్తం 300 చ.అ. ఇళ్ళను అందిస్తున్నది. కేంద్ర ప్రభుత్వం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆర్థిక సహాయంతో మరియు లబ్ధిదారులు తీసుకుంటున్న రుణాలతో మిగిలిన వాటిని నిర్మించడమవుతున్నది. ఈ కాలనీలలో ప్రభుత్వం అవసరమైన మౌలిక సదుపాయాలను కూడా కల్పిస్తున్నది.

మొదటి దశ క్రింద, 10,067 వైఎస్ఆర్ జగనన్న కాలనీలలో 15.60 లక్షల గృహాలను నిర్మించడమవుతున్నది. పట్టణాభివృద్ధి అథారిటీ ప్రాంతాలలో 1.5 సెంట్లు మరియు పట్టణ స్థానిక సంస్థల ప్రాంతాలలో 1 నుండి 1.5 సెంట్ల విస్తీర్ణం గల స్థలము లబ్ధిదారులకు ఇవ్వడమైనది. పిఎంఎవై-పట్టణ-బిఎల్ సి/పిఎంఎవై-గ్రామీణ కార్యక్రమం క్రింద కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వ వాటా విరాళంతో కలిపి ఒక్కొక్క గృహం యూనిట్ వ్యయం రూ.1.8 లక్షలుగా ఉంది. పైన పేర్కొన్న వాటితో పాటు లబ్ధిదారులకు 3 శాతం వడ్డీతో మిగిలిన వడ్డీ భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తూ, రూ.35,000/- ల రుణాన్ని అందించడమవుతుంది.

జాతీయ భవనాల నిర్మాణ ప్రమాణాలను తగు విధంగా అనుసరిస్తూ టైపు డిజైన్ ఖరారు చేయడమైనది. 340 చదరపు అడుగుల విస్తీర్ణంలో మరియు ప్రతి గృహము ఒక బెడ్రూమ్, లివింగ్రూమ్, కిచెన్, బాత్ కమ్ టాయిలెట్ మరియు వరండాలను కలిగి ఉంటుంది. అన్ని గృహాలనూ

మ్యాపింగ్ చేసి భూ గృహ సంబంధ గుర్తింపును ఇవ్వడమయినది. ఈ గృహాల నిర్మాణం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు అత్యంత ఊతమిస్తుంది, అధిక ప్రమాణంలో ఉపాధి అవకాశాలను కూడా అందిస్తుంది. మొదటి దశలో, 15.6 లక్షల గృహాల నిర్మాణం కోసం సామాగ్రీ మరియు ఉద్యోగుల అవసరత క్రింది విధంగా ఉంది:-

సిమెంటు : 71 లక్షల టన్నులు.

స్టీలు : 7.56 లక్షల టన్నులు.

ఇటుకలు : 1250 కోట్లు.

ఇసుక : 312 లక్షల టన్నులు.

ఉపాధి : 21.4 కోట్లమంది నైపుణ్యత లేని మరియు 10.6 కోట్ల నైపుణ్యత కలిగిన/పాక్షిక నైపుణ్యం కలిగిన పనిదినాలు.

**గృహాల నిర్మాణం కోసం లబ్ధిదారులకు మూడు ఐచ్ఛికాలను ఇవ్వడమైంది.**

I వ ఐచ్ఛికం:- లబ్ధిదారుడు స్వయంగా గృహాన్ని నిర్మించుకుంటారు మరియు గృహం యొక్క నిర్మాణ దశ ఆధారంగా లబ్ధిదారుల ఖాతాలోకి రూ.1.80 లక్షల మొత్తాన్ని నేరుగా బదిలీ చేయడమవుతుంది.

IIవ ఐచ్ఛికం:- లబ్ధిదారుడు స్వయంగా గృహాన్ని నిర్మించుకుంటారు. ఐతే రాష్ట్ర ప్రభుత్వం సమకూరుస్తున్న సామాగ్రీకోసం వారు ఎంచుకుంటారు, ఈ విషయంలో, సామాగ్రీని రాష్ట్ర ప్రభుత్వం సరఫరా చేసి మిగిలిన కార్మిక చార్జీలను లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా చెల్లించడమవుతుంది.

III వ ఐచ్ఛికం:- గృహాల నిర్మాణం తమకు తాము చేపట్టలేని లబ్ధిదారుల విషయంలో, లబ్ధిదారులు బృందాలుగా ఏర్పడడం ద్వారా ప్రధాన మేస్త్రికి కి గృహ నిర్మాణ పనిని ప్రభుత్వం అప్పగిస్తుంది.

వరుసగా మొదటి దశలోని 15.60 లక్షల లబ్ధిదారులలో I వ ఐచ్ఛికాన్ని 4.23 లక్షల మంది, II వ ఐచ్ఛికాన్ని 8.10 లక్షల మంది మరియు III వ ఐచ్ఛికాన్ని 3.27 లక్షల మంది లబ్ధిదారులు ఎంచుకున్నారు.

రాయితీ రేట్లతో నిర్మాణ సామాగ్రీని అందించడం ద్వారా గృహాల నిర్మాణానికి లబ్ధిదారులకు ప్రభుత్వం వీలు కల్పిస్తుంది. ఒక్కొక్క సిమెంటు బస్తాకు రూ.350 - 400/- ఉన్న ప్రస్తుత మార్కెట్ విలువకు గానూ, పిపిసి సిమెంటు ఒక బస్తాకు రూ.225/- చొప్పున, ఓపిసి సిమెంటు బస్తాకు రూ.235/- చొప్పున, ప్రతి లబ్ధిదారునికి 90 బస్తాల సిమెంటును ప్రభుత్వం అందిస్తుంది.

ఒక్కొక్క లబ్ధిదారునికి 20 టన్నుల ఇసుకను ఉచితంగా ప్రభుత్వం సమకూరుస్తున్నది. ఇసుక ధరను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నది. సమీప గ్రామ మరియు వార్డు సచివాలయం నుండి లబ్ధిదారునికి ఇసుక కూపన్ అందిస్తున్నది. సమీపంలోని స్టాక్ యార్డ్/డిపో/రీచ్ నుండి 40 కిలోమీటర్ల కంటే ఎక్కువ దూరంలో ఉన్న లేఅవుట్ల విషయంలో, ప్రభుత్వమే అవసరమైన వ్యయాన్ని ఖర్చు చేస్తూ లేఅవుట్లకు ఇసుకను రవాణా చేస్తున్నది.

లబ్ధిదారులకు మార్కెట్ ధర కంటే తక్కువ ధరకు ఉక్కు మరియు తలుపులు, పెయింట్లు, ఎలక్ట్రికల్ సామాగ్రీ, శానిటరీ సామాగ్రీ వంటి 14 రకాల సామాగ్రీలను కూడా ప్రభుత్వం సమకూరుస్తున్నది. రివర్స్ టెండరింగ్ ద్వారా ప్రభుత్వం రేట్లను ఖరారు చేసింది, తద్వారా లబ్ధిదారులకు గణనీయమైన ఆదా అయింది. వారం వారీ ప్రాతిపదికపై లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు నేరుగా చెల్లింపులను చేయడమవుతున్నది.

నిర్మాణ వ్యయాన్ని తగ్గించడానికి, 500 కంటే ఎక్కువ గృహాలు కలిగిన పెద్ద లేఅవుట్ల దగ్గర సిమెంట్, ఉక్కు మరియు ఇతర నిర్మాణ సామాగ్రీలను నిల్వ చేయడానికి తాత్కాలిక గోదాములను నిర్మించాలని కూడా నిర్ణయించడమైనది. ఇప్పటివరకు 65 గోదాములకు మంజూరును ఇవ్వడమయింది. అదేవిధంగా, లబ్ధిదారులకు నిర్మాణ వ్యయాన్ని తగ్గించడానికి 1000 గృహాల కంటే ఎక్కువ గృహాలను కలిగిన లేఔట్ లలో ఇటుక/ బ్లాక్ తయారీ యూనిట్లను ఏర్పాటు చేయాలని ప్రతి పాదించడమయింది. ఇప్పటివరకు, లేఅవుట్లలో అటువంటి 157 యూనిట్లను ఏర్పాటు చేయడమైనది.

గృహాల నిర్మాణం కోసం గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులు మరియు వాలంటీర్ల సేవలను ఉపయోగించడమవుతున్నది. గృహాల నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి గ్రామ/వార్డు

సచివాలయాలలోని ఇంజనీరింగ్ అసిస్టెంట్లు/వార్డు వసతి కార్యదర్శులకు రికార్డింగ్ మరియు బిల్లును అప్‌డేట్ చేసే అధికారాలను బదలాయించడమైనది. అదేవిధంగా, గృహాల మ్యాపింగ్ మరియు జియోట్యాగ్గింగ్ బాధ్యతను డిజిటల్, అసిస్టెంట్లు/వార్డు డేటా ప్రాసెసింగ్ కార్యదర్శులకు అప్పగించడమైనది. బ్యాంకులు/స్వయం సహాయక బృందాల ద్వారా లబ్ధిదారులకు రూ.35,000/- అదనపు రుణాన్ని ఏర్పాటు చేస్తూ, లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలను ప్రారంభించే బాధ్యతను వెల్ఫేర్ అసిస్టెంట్లు/వార్డు వెల్ఫేర్ కార్యదర్శులకు ఇవ్వడమయింది. గృహాల నిర్మాణంలో లబ్ధిదారులను చైతన్య పరుస్తూ, మార్గదర్శకం చేసే పనిని వాలంటీర్లకు అప్పగించడమైనది, వారు గృహాల నిర్మాణంలో లబ్ధిదారులు ఎదుర్కొంటున్న ఎటువంటి సమస్యలనైనా పరిష్కరిస్తున్నారు.

ఇళ్ళ నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయి. మరియు రాష్ట్ర వ్యాప్తంగా లే అవుట్లలో ఇళ్ళ నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయి. ఇప్పటి వరకు 11.65 లక్షల ఇళ్ళు గ్రౌండిగ్ కాగా, 3 లక్షల ఇళ్ళు బేస్‌మెంట్, ఆపైన దశలో ఉన్నాయి. ఇళ్ళ నిర్మాణాన్ని సులభతరం చేసేందుకు రూ.2,793 కోట్ల మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాలకు నేరుగా బదిలీచేయడం జరిగింది. మరియు సామాగ్రీని సరఫరా చేసే వారికి చెల్లింపుగా రూ.555 కోట్లను ఖర్చు చేయడం జరిగింది (మొత్తం వ్యయం : రూ.3,348 కోట్లు). అదేవిధంగా, ఏపిటిఐడిసిఓ క్రింద, 1,07,814 ఇళ్లను పూర్తి చేయడం జరిగింది మరియు 63,306 ఇళ్ళు పూర్తి కావస్తున్నాయి. 2022, జనవరి నుండి లబ్ధిదారులకు ఇళ్ళను అప్పగించడం ప్రారంభమయ్యింది. మరియు 2022 డిసెంబరు నాటికి ఇది పూర్తి కావొస్తుందని ఆశించమయింది. వచ్చే 2 సంవత్సరాలలో రాష్ట్రంలోని అర్హులైన కుటుంబాలన్నింటికీ శాచురేషన్ పద్ధతిలో శాశ్వత గృహాలను అందించాలనే లక్ష్యానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది.

రాష్ట్ర వ్యాప్తంగా 17,005 లేఅవుట్లలో మొత్తం 30.60 లక్షల గృహాలను ప్రతిపాదించగా, 10,067 లేఅవుట్లలో మొదటి దశలో 15.60 లక్షల గృహాలను అభివృద్ధి పరచడమవుతున్నది. నిర్మాణ ప్రయోజనాల కోసం ఈ లేఅవుట్లలో నీరు మరియు విద్యుత్తును అందించడం కోసం రూ.1200 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమవుతున్నది. అంతేకాక, రోడ్లు, తాగునీరు, విద్యుత్తు, డ్రైనేజి,

ఇంటర్నెట్ మున్నగు వాటికోసం ఈ కాలనీలలో శాశ్వత మౌలిక సదుపాయాల నిమిత్తం రూ.32,909 కోట్ల మొత్తానికి సవివరమైన ప్రాజెక్టు నివేదికలను రూపొందించడమైనది. అంతేకాక, జనాభా ప్రమాణాల ప్రాతిపదిక పై ఈ లేఅవుట్లలో పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్వాడీ కేంద్రాలు, బహిరంగ ప్రదేశాలు, పార్కులు, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, డిజిటల్ లైబ్రరీలు మున్నగు సముచిత సామాజిక మౌలిక సదుపాయాల కోసం ప్రణాళికలను రూపొందించడమైనది.

పనుల ప్రారంభ పురోగతిని వేగవంతం చేయడానికి ఈ లేఅవుట్లలోని అప్రోచ్ రోడ్లు చేపట్టటం, విద్యుత్ వినియోగితాల తరలింపు, గోదాముల నిర్మాణం, భూమిని చదును చేయడం మరియు ఏవేని ఇతర కీలక మౌలిక సదుపాయాల పనిని చేపట్టడం కోసం ప్రభుత్వం రూ.282.31 కోట్లను కూడా మంజూరు చేసింది.

గృహ నిర్మాణ సిబ్బంది మరియు ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు తిరుపతిలోని ఐఐటి ద్వారా నాణ్యత అంశాలపై శిక్షణ ఇవ్వడమైనది. అంతేకాక, గృహాల నిర్మాణంలో నాణ్యత ఉండేటట్లు చేయడానికి **"వాప్కోస్"** ద్వారా మూడవ పార్టీ నాణ్యతా తనిఖీని నిర్వహించడమవుతున్నది. జిల్లా స్థాయిలో నాయకత్వాన్ని అందించడానికి మరియు వివిధ శాఖలతో సమన్వయం చేయడానికి, కార్యక్రమం యొక్క విజయవంతమైన అమలును కట్టుదిట్టం చేయడానికి, ప్రభుత్వం ప్రతి జిల్లాలో గృహనిర్మాణం –జాయింట్ కలెక్టర్ పోస్టును ఏర్పాటు చేయడమే కాకుండా, 13 జిల్లాల్లో జూనియర్ టైమ్ స్కేల్ ఐఏఎస్ అధికారులను నియమించడమైనది.

**చెరుకువాడ శ్రీ రంగనాధ రాజు**

**గృహ నిర్మాణ శాఖామాత్యులు**

**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**